01ATP23F_01ATP23F.qxd 23-02-2025 PM 11:02 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 24 ఫిబ్రవరి 2025 పేజీలు : 04


# సమస్యల నిలయంగా మారిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల హాస్టల్

- వంట చేస్తూ గాయాల పాలవుతున్న విద్యార్థినులు
- రక్షణ కరువైందంటూ ఆవేదన చెందుతున్న తల్లిదండ్రులు
- వాహనమే లేని హాస్టల్ కి రెగ్యులర్ డ్రైవర్ పోస్ట్ కేటాయింపు
- మేడం,సారు మా సమస్యను పరిష్కరించండి
- డి ఎం అండ్ హెచ్ ఓ,జిజిహెచ్ సూపరింపెండెంట్‌ను అభ్యర్థించిన నర్సింగ్ విద్యార్థులు



డిఎం అండ్ హెచ్ ఓ కు వినతి పత్రాన్ని ఇస్తున్న నర్సింగ్ హాస్టల్ విద్యార్థినులు

**అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల హాస్టల్ సమస్యల నిలయంగా మారింది. మెరిట్ ద్వారా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో సీటు సంపాదించుకున్నాం అనే ఆనందాన్ని విద్యార్థులు పొందేలోపు అక్కడ సమస్యలు వారిని తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురి చేస్తూ భయాందోళనలో నెడుతున్నాయి. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో సీటు పొందిన 80 మందికి విద్యార్థినులకు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న హాస్టల్లో వసతి కల్పించే ఉద్దేశంతో హాస్టల్ ను ఏర్పాటు చేశారు. అయితే ఈ హాస్టల్లో అనేక రకాల సమస్యలు ఉన్న గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు కానీ, జిల్లా వైద్యాధికారి ఈబీ దేవి కానీ సమస్యల గురించి ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదు. 80 మంది విద్యార్థులు ఉండాల్సిన హాస్టల్లో కేవలం 52 మంది విద్యార్థులు మాత్రమే ప్రస్తుతం వసతి పొందుతున్నారు. వీరికి హాస్టల్ లో వంట చేసి వడ్డించాల్సిన వంట మాస్టర్లు మూడేళ్లుగా లేకపోవడంతో విద్యార్థినులే స్వయంగా వంట చేసుకుంటూ గాయాల పాలవుతున్నారు. హాస్టల్లో ఉన్న బాత్రూంలను శుభ్రం చేయడానికి ఉండాల్సిన శానిటేషన్ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో విద్యార్థినిలు వినియోగించే బాత్రూంలు వంతుల వారీగా శుభ్రం చేసుకుంటున్నారు విద్యార్థులు పడుతున్న సమస్యలు తల్లిదండ్రుల దృష్టికి రావడంతో వారు హాస్టల్ వద్దకు చేరుకొని అధికారులను నిలదీయగా ఈ సమస్యలన్నింటిపై అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ఎలాంటి స్పందన లేదు అంటూ ప్రిన్సిపల్ తల్లిదండ్రులకు తెలిపారు .ఇక్కడ కోసమెరపు ఏంటంటే నర్సింగ్ విద్యార్థులు ఫీల్డ్ కి వెల్లడానికి హాస్టల్ కు వాహనం అవసరం కానీ , హాస్ట ల్ కు వాహనమే లేదు కానీ రేగ్యులర్ డ్రైవర్ ను నియమించారు.అతను రోజు వచ్చి విద్యార్థినుల రవాణా కోసమే తప్ప మరే విషయానికి నన్ను వినియోగించవద్దు అంటూ అక్కడి సిబ్బందికి చెప్పి హాస్టల్లో సమయం వృధాగా గడుపుతూ లక్షల్లో జీతాలు పొందుతున్నాడు. ఎంతో అవసరమైన వంటమనిషి, శానిటేషన్ సిబ్బందిని నియమించని అధికారులు డ్రైవర్ పోస్ట్ ను ఎందుకు కేటాయించారో వారికే తెలియాలి. హాస్టల్ చుట్టూ రక్షణ కూడా ఉండాల్సి ఉన్న చాలా మటుకు రక్షణ కూడా శిథిలావస్థకు చేరుకుని మెయిన్ రోడ్డు నుండి చాలామంది తాగుబోతులు హాస్టల్ ప్రాంగణంలో చొరబడి అక్కడ మందు తాగుతూ ఉంటారని పలువురు విద్యార్థులు వాపోయారు. కలకత్తా డాక్టర్ వదంతం జరిగిన కొత్తలో పోలీసులు ఆస్పత్రి అధికారులు హాస్టలను సందర్శించి చాలా మటుకు మార్పులు చెరుపులు సూచించారు కానీ అవి నేటికీ నెరవేరలేదు. విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల గురించి జి జి హెచ్ సూపరిండెంట్ వద్దకు వెళ్లగా ఆయన కేవలం హాస్టల్ సిబ్బంది జీతాలు వరకు మాత్రమే నా పరిధి అంటూ మీరు డిఎం అండ్ హెచ్ ఓ కలవాలి అని చావు కబురు చల్లగా చెప్పారని తల్లిదండ్రుల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు ఇక్కడ సమస్య పరిష్కారం కాకపోవడంతో డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయానికి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు చేరుకొని డిఎంహెచ్ఓ ను నిలదీయగా ఆమె సూపరిండడంతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల హాస్టల్ కు తక్షణం స్వీపర్, వంట మనిషిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తల్లితండ్రులు కోరుతున్నారు.

# విద్యార్థుల సంక్షేమం గోవిందా..గోవిందా..!

- వంట మనుషులే వార్డెన్లు - కాకి లెక్కలతో కొల్లగొడుతున్న వైనం



రత్నగిరి బీసీ సంక్షేమ హాస్టల్లో ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఉన్న దృశ్యం



మధుడి బిసి సంక్షేమ హాస్టల్లో ఆరుగురు విద్యార్థులు మాత్రమే ఉన్న దృశ్యం

**శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 23 , ప్రభాత వార్త ప్రతినిధి:**

వెనుకబడిన వర్గాల పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ హాస్టల్లో అవినీతిమయమై అక్రమార్జన 2.0 ను తలపిస్తున్నాయి. ముఖ్యంగా బిసి సంక్షేమ హాస్టల్ అధికారులు హాస్టళ్లలో హాజరైన విద్యార్థుల కంటే అధిక శాతం హాజరును రికార్డులలో చూపుతూ బిల్లులు దండుకుంటున్న వైనాలు తోడేకొద్దీ వెలుగు చూస్తూనే ఉన్నాయి. ఆయా హాస్టల్లో వార్డెన్లు లేకపోగా వంట మనుషులే వార్డెన్ల అవతారం ఎత్తి తమకు తోచిన రీతిలో హాస్టల్ లో నిర్వహణ చేస్తుండడం గర్హనీయం. ఏ హాస్టల్ ను సందర్శించిన అక్కడ వార్డెన్ లు మాత్రం కనిపించరు. ఇదేమని సంబంధిత ఏబీసీడబ్ల్యూఓ లను ప్రశ్నిస్తే మమ్మల్ని అడిగి సెలవుపై వెళ్లారంటూ వారిని వెనుకేసు కొస్తుండడం శోచనీయం. హాస్టల్ వార్డెన్లు, అధికారులు ప్రత్యక్షంగాను, అటు పరోక్షంగాను కాకి లెక్కలు చూపుతూ లక్షలాది రూపాయలు బిల్లులు దండుకుంటున్న వైనం నా భూతో నా భవిష్యత్తు అన్న చందంగా కొనసాగుతోందని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూ ప్రకారం వేళకు మంచి పౌష్టిక ఆహారం తో కూడిన తిండి పెట్టాల్సిన సమయంలో వంట మనుషులు తమ ఇష్టానుసారం వండి వారుస్తూ పెట్టిందే తినాలి.... మమ్మల్ని ప్రశ్నించే దమ్ము ఎవరిది.... అన్న తీరులో హాస్టల్స్ నిర్వహణ సాగిస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పెనుగొండ డివిజన్ నీలకంఠాపురం, రత్నగిరి, మధూడి హాస్టళ్లను ప్రభాతవార్త ప్రతినిధి సందర్శించారు. ఏ హాస్టల్ ను సందర్శించిన, అందులోని లోపాలు, పలు అక్రమాలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. ఇదే తీరుగా నీలకంఠాపురం హాస్టల్ నందు 200 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా కేవలం 90 మంది విద్యార్థులు మాత్రమే కనిపించడం విశేషం. సదరు విద్యార్థులకు ఆదివారం మెనూ ప్రకారం మధ్యాహ్నం చికెన్ బిర్యాని, గోంగూర పచ్చడి, పెరుగు రైతాలతో అన్నం వడ్డించాల్సి ఉంది. కాగా 90 మంది విద్యార్థులకు గాను కేవలం ఐదు కేజీల చికెన్ తీసుకువచ్చి రుచి పచి లేని వంట చేసి , చికెన్ కూరలో అధికంగా నీళ్ల వేసి వడ్డించడం చూస్తే అన్ని హాస్టల్లో ఇది షరా మామూలే అని పించింది. ఈ విషయమై చికెన్ బిర్యాని ఎందుకు చేయలేదని ప్రశ్నించగా ముక్కలు పిల్లలకు సరిపోవని కూర అయితే సమానంగా పంచవచ్చని వండినట్లు వంట మనిషి రుద్రమ్మ చెప్పడం గమనార్హం. అలాగే విద్యార్థుల కొరకు తీసుకువచ్చిన అరటిపళ్ళు పచ్చివిగా, నాణ్యత ఏమాత్రం లేకుండా కనిపించాయి. వార్డెన్ ఎక్కడున్నారంటూ ప్రశ్నించగా ఆయన రత్నగిరి హాస్టల్ ఇన్ చార్జ్ అని అక్కడున్నారంటూ చెప్పుకొచ్చారు. సరే అంటూ అక్కడి నుండి రత్నగిరి హాస్టల్ కి వెళ్లి చూడగా అక్కడ కూడా ఆయన కనిపించకపోగా సదరు హాస్టల్లో 86 మంది విద్యార్థులు ఉండాల్సిన తరుణంలో కేవలం ముగ్గురు విద్యార్థులు మాత్రమే కనిపించారు. ఇదేమిటని వంట మనిషి శివన్న ను ప్రశ్నించగా 20 మంది పిల్లలు ఉన్నారని వారు ఆడుకునేందుకు ఆట స్థలానికి వెళ్లారని సమాధానం ఇచ్చారు. ఈ విషయమై పెనుగొండ ఏ బీసీ డబ్ల్యూ ఓ గంగాధర్ ను ప్రత్యక్ష ప్రసారం ద్వారా సంప్రదించగా హాస్టల్ ఈ విధంగా ఉండడం తనకు ఏమాత్రం తెలియదని, తక్షణమే తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటానని చెప్పుకొచ్చారు. అదేవిధంగా అక్కడి నుండి ఆగళ్లి మండలం మధూడి బిసి హాస్టల్ ను సందర్శించగా అక్కడ అధికారిక లెక్క ప్రకారం 105 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా కేవలం 6 మంది విద్యార్థులు మాత్రమే కనిపించడం మరో విశేషం. దీనికి తోడు మెనూ ప్రకారం చికెన్ బిర్యానీ, గోంగూర పచ్చడి, పెరుగు రైతాలను వడ్డించాల్సి ఉండగా అధికారులు రసం అన్నం చేసి వడ్డించడం ఆశ్చర్యం కలిగించింది. ఈ విషయమై పెనుగొండ ఏబీసీ డబ్ల్యూ ఓ ను వివరణ కోరగా సదరు వార్డెన్ చికెన్ బిర్యాని సాయంత్రం వండుతానని తనకు చెప్పాడని, తనను సంప్రదించే సెలవు పై వెళ్ళాడని చెప్పడం చూస్తే వారి మధ్య సయోధ్య ఏ తీరులో ఉందో అవగతమవుతుంది. ప్రభుత్వం వెనుకబడిన తరగతుల విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలన్న సంకల్పంతో విద్యార్థుల కొరకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు వారికి అందకపోగా అరకొర సదుపాయాలతో హాస్టల్లు కొనసాగుతుండడంతో, పదవ తరగతి ఫలితాల్లో సైతం సత్ఫలితాలు కనిపించడం లేదన్న విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలి తమ జేబుల్లోకి అక్రమార్జన ఏ విధంగా రాబట్టుకోవాలో లెక్కలు వేసుకుంటూ బాధ్యతలను విస్మరిస్తున్న సదరు అధికారులపై ఉన్నతాధికారులు, ప్రభుత్వం సరైన చర్యలు తీసుకొని బీసీ సంక్షేమ హాస్టల్ ల వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమ ఉదాసీన వైఖరిని మానుకొని నిరుపేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించి బందోబస్తును సమీక్షించిన జిల్లా ఎస్పి



పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న దృశ్యం



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పి జగదీష్

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

నగరంలోని స్థానిక ఎస్ఎస్‌బిఎన్ కళాశాల, ఆర్ట్స్ కళాశాల, నలంద, ఎస్వి డిగ్రీ కళాశాల, జెఎన్‌టియు, రైపర్, అనంతలక్ష్మి, కెఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పి జగదీష్ పరిశీలించారు. ఆదివారం భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి బందోబస్తు వున్న పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో పకడ్బంధీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు, మాల్ ప్రాక్టీస్ వంటి సంఘటనలు జరగుండా పకడ్బంధీ భద్రత చర్యలు చేపట్టారు. అభ్యర్థులు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి వుంచే విధంగా ఆదేశాలు ఇచ్చారు. పరీక్ష పూర్తయ్యే వరకు అందరూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఉదయం 10 నుండి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు గ్రూప్-2 పరీక్షలు కొనసాగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రూప్-2 అభ్యర్థుల పరీక్షలు నిర్వహించామన్నారు.

# సజావుగా గ్రూప్-2 పరీక్షలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు ఏపిపిఎస్‌సి, గ్రూప్-2 పరీక్షలు సజావుగా, పకడ్బంధీగా నిర్వహించారు. ఆదివారం అనంతపురం నగరంలోని ఆలమూరు రోడ్డులో వున్న పివికెకె కళాశాలలో ఏపిపిఎస్‌సి, గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు కల్పించాలన్నారు. అభ్యర్థులకు అవసరమైన తాగునీరు అందించాలని, ఫ్రిస్కింగ్ జరగకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ వుండాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీష్ డిడి శ్రీనివాసనాయక్, తహశీల్దార్ హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రూప్-2 పరీక్షలను నిర్వహించాలి : జాయింట్ కలెక్టర్

ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏపిపిఎస్‌సి, గ్రూప్-2 పరీక్షలను నిర్వహించాలని, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ ఆదేశించారు. ఆదివారం ఉదయం సెషన్‌లో అనంతపురం నగరంలోని శ్రీసత్యసాయిబాబా నేషనల్ డిగ్రీ కాలేజ్, విజయవాడ నలంద జూనియర్ కళాశాల, పిపికెకె ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, జెఎన్‌టియుఎ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎస్వి డిగ్రీ, పీజి కాలేజ్, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలల్లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. మధ్యాహ్నం సెషన్‌లో ఎస్‌కెయు, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల కేంద్రాల్లో జరుగుతున్న గ్రూప్-2 పరీక్షలను జెసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రూప్-2 పరీక్షలను నిర్వహించాలని, ఇందుకు అన్ని చర్యలు తీసుకోవాలని వెన్యూ సూపర్‌వైజర్లు, చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాలను పటిష్టమైన బందోబస్తుతో కలెక్టరేట్‌కు తరలించాలని ఆదేశించారు.

# చకచకా ఉదిరిపికొండ-ఉరవకొండ తాగునీటి పథకం పనులు..!

- ఉరవకొండలో పూర్తి అయిన 4 లక్షల లీటర్ల నీటి సామర్థ్యంగల సంప్ నిర్మాణం
- 17 కిలోమీటర్ల తాగునీటి పైప్‌లైన్ పనుల్లో దాదాపు 13 కిలోమీటర్ల మేర పూర్తి
- మరో నెలరోజుల్లో మొత్తం వంద శాతం పనులన్నీ పూర్తి అయ్యే అవకాశం
- మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో తీరనున్న ప్రజల తాగునీటి కష్టాలు



పైప్‌లైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్న దృశ్యాలు



నిర్మాణం పూర్తి అయిన 4 లక్షల లీటర్ల నీటి సామర్థ్యంగల సంప్

**ఉరవకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

పీఏబీఆర్ ద్వారా ఉదిరిపికొండ నుండి ఉరవకొండ పట్టణానికి తాగునీటిని అందించడానికి నిర్దేశించిన పథకం పనులు చకచకా కొనసాగుతున్నాయి. మరో నెలరోజుల్లో పనులన్నీ పూర్తి అయ్యే పరిస్థితులు కనబడుతుండగా తాగునీటి సమస్యతో సతమతమయ్యే ఉరవకొండ పట్టణ ప్రజలకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో భారీ ఊరట లభించనుంది. వివరాల్లోకి వెళితే...

జల్ జీవన్ మిషన్ కింద 21,54,80,000 రూపాయల అంచనా వ్యయంతో ఉరవకొండ పట్టణంతోపాటు మండలంలోని 27 గ్రామాలకు తాగునీటి సరఫరా సదుపాయాన్ని 100శాతం ఎఫ్.హెచ్.టీ.సీలు, 55 ఎల్పీసీడీతో ఏర్పాటు చేసే పనులను ఈ ఏడాది జనవరి 1వ తేదీన రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ భూమిపూజ చేసి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఒంగోలుకు చెందిన బార్ ఇన్‌ఫ్రాకాన్ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 16.35 కోట్ల రూపాయల వ్యయంతో పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ కార్యాలయం ఆవరణంలో 4 లక్షల లీటర్ల నీటి సామర్థ్యంగల సంపు, ఉదిరిపికొండ నుండి ఉరవకొండ వరకు 17.2 కిలోమీటర్ల పొడువునా నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే సంప్ నిర్మాణం పూర్తి కాగా దాదాపు 13 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ పనులు పూర్తి అయ్యాయి. మిగిలిన 4 కిలోమీటర్ల పనులు పూర్తి అయి స్కీమ్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడానికి మరో నెలరోజులు పట్టే అవకాశం కనిపిస్తోంది. దీంతో ఈ స్కీమ్ ద్వారా పట్టణానికి మరో 20 లక్షల లీటర్ల నీళ్ల అదనంగా రానుండగా ఈ వేసవిలో పట్టణ ప్రజలకు నీటి సమస్యను ఎదుర్కొనే పరిస్థితులు ఉండవని తెలుస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ కూర్పులో తలమునకలవుతున్నా ఈ స్కీమ్ పనులపై నిత్య ఆరా తీస్తూ పనులు శరవేగంగా కొనసాగడానికి అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. జిల్లాకు విచ్చేసిన ప్రతిసారి పనులను పరిశీలిస్తూ..ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. తమ దాహార్తిని తీర్చడానికి మంత్రి చూపుతున్న ప్రత్యేక చొరవపై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామానికి రోడ్లు వేస్తున్నాం

- ఇళ్లు, ఇళ్ల పట్టాలు త్వరలోనే అందిస్తామని ఎమ్మెల్యే సునీత హామీ - సదాశివకాలనీకి సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్ అందిస్తామన్న సునీత



రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వంలో ఏ గ్రామంలో కూడా రోడ్డు సమస్య లేకుండా చేస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీలోని మధురానగర్, సదాశివనగర్ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణాని కి ఆమె భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో ఒక్కో కాలనీకి 25లక్షల చొప్పున మొత్తం 50లక్షల నిధులు మంజూరు కాగా వాటికి సంబంధించిన పనులను ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు. సదాశివకాలనీకి సంబంధించిన వారు ఎమ్మెల్యే వద్దకు తమ సమస్యలు చెప్పుకున్నారు. ఇక్కడ 250 కుటుంబాల వారు ఇళ్ల నిర్మించుకున్నారని.. వీటికి ఇంటి పట్టాలు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే వాటికి పట్టాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో ఉన్న మిగిలిన వారికి కొత్తగా ఇంటి స్థలాలు, ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. అంగన్వాడీ స్కూల్ కు నూతన భవనం నిర్మిస్తామన్నారు. పింఛన్లు, రేషన్ కార్డుల సమస్యలు చెప్పగా.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు, రేషన్ కార్డులు త్వరలోనే అందిస్తామన్నారు. మరోవైపు తాగునీటి సమస్య గురించి కాలనీ వాసులు చెప్పగా.. వాటర్ ప్లాంట్ కోసం షెడ్ ఏర్పాటు చేసుకో వాల ని, ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం వచ్చాక గ్రామీణ ప్రాంత సమస్యలపై ఎక్కు వగా దృష్టి సారించి ఒద న్నారు. ఇందు లో భాగంగా గ్రామస్థులు తీ వ్ర ఇబ్బందులు ఎదుర్కొం టు న్న నేపథ్యంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ఇతర మౌళిక వసతులు కూడా కల్పిస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో గ్రా మాల అభివృద్ధి గురించి మ చ్చుకైనా ఆలోచించలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రోడ్లు వేస్తామని చెప్పామని.. ఇప్పుడు నూతన రోడ్లతో గ్రామాల్లోకి అడుగు పెడుతున్నామని ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఈ కార్య్ర కమంలో ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు, మండల కన్వీనర్ సూర్య నారాయణ, మాజీ జెడ్పిటిసి వేణు గోపాల్, మండల ప్రధాన కార్యదర్శి పాము రాయి రఘు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, మండల స్థానిక టిడిపి నా యకులు, సిపిఐ నాయకు లు, అధికారులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోండి**

**లేపాక్షిలో 25 నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

వివరాలు 4 లో...

02ATP23_02ATP23.qxd 23-02-2025 PM 11:07 Page 1



## అద్భుతం ఆ శిల్పకళ.... శాశ్వత యునెస్కో గుర్తింపు కావాలి

**-లేపాక్షి వీరభద్రాలయంపై నిపుణుల కమిటీ నియామకానికి వినతి**

**-విజయవాడలో అధికారులను కలిసిన చరిత్రకారుడు మైనాస్వామి**

**గోరంట్ల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**



వినతిపత్రం అందచేస్తున్న మైనాస్వామి

లేపాక్షి వీరభద్రాలయం సముదాయానికి ఐక్యరాజ్య సమితి యునెస్కో వారసత్వ కట్టడాల జాబితాలో శాశ్వ తంగా చోటు సంపాదించ డానికి ఒక నిపుణుల కమిటీని నియమించి నివేదికను తయారు చేయించాలని ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక వ్యవ హారాలశాఖ సంచాల కులు డాక్టర్ ఆర్. మల్లికార్జున కు విజ్ఞప్తి చేసినట్లు గోరంట్ల మండలానికి చెందిన చరిత్రకారుడు మైనాస్వామి చెప్పారు. శనివారం సాయంత్రం విజయవాడలో సంచాలకుడిని కలిసి నిపుణుల కమిటీ నియామక అంశాన్ని చర్చించినట్లు చరిత్రకారుడు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. లేపాక్షి వీరభద్రాలయం సముదాయాన్ని యునెస్కో వారసత్వ కట్టడాల తాత్కాలిక జాబితాలో 2023 మార్చి 30న యునెస్కో ప్రకటించింది. అయితే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తదను గుణంగా ఆలయంలోని నిర్మాణ విశేషాలు, అత్యున్నత శిల్ప సంపద, అత్యద్భుత తైలవర్ణ చిత్రాలు, ప్రపంచంలోనే పెద్దదైన రాతి నంది భారీ విగ్రహం వంటి విష యాలపై సమగ్ర అధ్యయనం చేసి నివేదికను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని మైనాస్వామి తన లేఖలో కోరారు. ఆసియాలో కెల్లా అతి పెద్దదైన వీరభద్రస్వామి ఉగ్రరూప తైలవర్ణ చిత్రం నిలువెత్తు పద్మిని మహిళ సుందరశిల్పం, నేలను తాకని ఆకాశస్తంభం, భిక్షాటనమూర్తి శివ అద్భుత శిల్పం, ఏడుపడగల నాగలింగం, నంది భారీ విగ్రహం లేపాక్షి ఖ్యాతిని పెంచుతున్నా యని తన లేఖలో వివరించారు. లేఖను రాష్ట్ర ప్రభుత్వానికి పంపి కమిటీ నియామకానికి చర్యలు చేపడతామని సంచాలకులు మల్లికార్జున తెలిపారు.

## ఆలయం వద్ద మూత్ర విసర్జన

**- వికృత చేష్టలకు కారకులు ఎవరు**

**చిలమత్తూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఓ వ్యక్తి మూత్రవిసర్జన చేస్తూ బహిర్గతమైన వీడియో వైరల్‌గా మారింది. ఎన్నడూలేని విధంగా ఆలయం వద్ద మూత్రవిసర్జన చేయడం అపచారమని ఆ వీడియో చూసిన హిందూబంధువులు పెదవి విరుస్తున్నారు. అయితే కొంత మంది రాజకీయ ప్రోద్బలంతోనే ఎవరూ ఏమి చేయలేరని ధీమాతో ఇలా వికృత చేష్టలకు పాల్పడుతున్నారని మరికొందరు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా మండలంలో ఎప్పుడూ లేని విధంగా ఆలయం వద్ద మూత్ర విసర్జన చేయడం వీడియో బయటకు రావడంతో జిల్లా వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. బ్రహ్మోత్సవాలు వచ్చే నెలలో జరగనుండడంతో ఇలాంటి వికృత చర్యలు బహిర్గతం అవడం పట్ల హిందువులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి మండలంలో కుల మత బేదాలు లేకుండా ప్రజలు ఐకమత్యంగా ఎవరి పని వారు చేసుకుంటూ వారి వారి మతాలకు అనుగుణంగా ఆచారాలు పాటిస్తూ కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి దాష్టిక చర్య ప్రత్యక్షమవడం బాధాకరమని జీర్ణించుకోలేని విషయమని జై భజరంగ్‌దళ్ మండల అధ్యక్షులు సతీష్ ఆవేదనకు గురయ్యారు. ఇలాంటి వికృత ఆగంతకుల చర్యలు పునరావృతం కాకుండా మూత్ర విసర్జనకు పాల్పడిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమయిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఆలయం వద్ద మూత్ర విసర్జన చేసిన దృశ్యం

## వైభవంగా మైలార లింగేశ్వర స్వామి ధోనీపూజ కార్యక్రమాలు

**అమరాపురం ఫిబ్రవరి 23ప్రభాతవార్త**



ప్రత్యేక పూజలు దృశ్యం

మండల పరిధిలో తమ్మడేపల్లి గ్రామం నందు శ్రీ మైలార లింగేశ్వర స్వామి దేవాలయంలో ఆది వారం ధోనీపూజా కార్య క్రమాన్ని వైభవంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా దేవాలయం నందు వేద పండితుల ఆధ్వర్యం లో అభిషేకం అర్చనలు, విశేష పూజా కార్యక్రమాలు అన్నదమ్ములు, భక్తాదుల సమక్షంలో వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.పూజారి హనుమంతరాయ, మాజీ ఎంపీటీసీ లింగరాజు తదితరులు మాట్లాడుతూ మైలార లింగేశ్వర స్వామి దేవాలయం నందు ధోని పూజ కార్యక్రమాన్ని ప్రారంభించి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా విశేష పూజలు ప్రత్యేక అలంకరణలు చేసినట్లు తెలిపారు. భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని గోరవయ్యల చేతనిర్వహించబడిన ధోని పూజ కార్యక్రమాన్ని తిలకించడంతోపాటు విశేష పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దేవాలయంలో విశేష పూజలను నిర్వహించారు.

## పంచాయితీ కార్యాలయం ముందు హనుమంతరాయప్ప ప్రతిఘటన



పంచాయితీలో జరిగిన అవినీతి గురించి టిపిఓకు వివరిస్తున్న మెంబర్ జిఎన్ హనుమంతరాయప్ప

**పావగడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

రొప్పం గ్రామ పంచాయితీలో జరిగిన అవినీతి అవ్యవహారాలపై సమగ్ర తనిఖీ చేయాలని గ్రామ పంచాయితీ మెంబర్ జిఎస్ హనుమంతరాయప్ప గత మూడు రోజులుగా పంచాయితీ కార్యాలయం ముందు ప్రతిఘటన చేపట్టారు. పంచాయితీలో అవినీతికి అ్యవహారాలకు అంతులేకుండా పోయిందని ఆరోపించారు. వర్గ 1, 15వ ఫైనాన్స్‌లో జరిగిన అవగాహనపై సమగ్ర తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా పంచాయితీలో 56 ఎకరాల 30 కుంట్లను ఖాతా చేసేందుకు అనుమతిచ్చారని కేవలం మూడు ఎకరాలకు మాత్రమే ఇవ్వకుండా పిడిఓ విజయ్‌కుమార్, పంచాయితీ అధ్యక్షులు కలిసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. సామాన్య సభ కూడా పిలవలేదని ఆరోపించారు. ఐదు నెలలైనా ఒక్క సభను కూడా నిర్వహించలేదన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఓ విజయ్‌కుమార్‌ను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అంతవరకు తన పోరాటాన్ని కొనసాగిస్తానన్నారు.

**ఫలించని చర్యలు :** టిపిఓ మారుతి ప్రసాద్ ధర్నా వద్దకు చేరుకొని మెంబర్ హనుమంతరాయప్పతో చర్చలు జరిపి మీ డిమాండ్లను ఉన్న తాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తామని ధర్నాను విరమించు కోవాలని కోరగా తమ డిమాండ్లను పరిష్కరించేంతవరకు తన పోరాటాన్ని కొనసాగిస్తానని భీష్మించుకొని కూర్చోవడంతో టిపిఓ వెనుతిరిగి వెళ్లారు.

## భక్తి శ్రద్ధలతో 108 సామూహిక యజ్ఞములు

**- భారీగా తరలివచ్చిన భక్తులు**



శంకరప్ప ఆధ్వర్యంలో సామూహిక హోమాలు



పాల్గొన్న చైర్మన్ తదితరులు

**హిందూపురం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

వైదిక యోగ సేవ సమాజ్, నిత్య హోమాలు సాధకుల బృందం నేతృత్వంలో ఆదివారం పట్టణంలోని దండురోడ్డులో ఉన్న ఏకశిలా హనుమాన్ ఆలయ ప్రాంగణంలో 108 యజ్ఞకుండములతో సామూహికంగా హోమాలను నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన ఈ కార్యక్రమంలో దంపతులు పాల్గొని హోమాల క్రతువు పూర్తి చేశారు. పండిత్ డాక్టర్ విశ్వ శ్రేవో ఆచార్య వేదమంత్రాలతో యజ్ఞాలు చేయించగా నిర్వాహకులు రిటైర్డ్ సెరికల్చర్ ఉద్యోగి దేవాంగం శంకరప్ప, రవి ప్రకాష్, నరసింహారెడ్డి తదితరుల నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. మున్సిపల్ చైర్మన్ రమేష్, డిఎస్పి మహేష్, సిఐ రాజగోపాల్ నాయుడు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. తదుపరి భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

## పురాతన సంతకు చెక్

**- సంతమార్కెట్‌ను పునఃప్రారంభించిన సంత కలవని వైనం**



అగళి సంతమార్కెట్ బోసిపోయిన దృశ్యం

**అగళి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

అగళి సంతమార్కెట్‌కు వందేళ్ల చరిత్ర ఉన్నా పురాతనమైనది. కోవిడ్ కారణంగా మూడు సంవత్సరాలు సంతమార్కెట్ జరగక పోవడంతో మూడు నెలల క్రితం మండలంలోని ప్రజా ప్రతినిధులంతా కలిసి సంతమార్కెట్‌ను పునఃప్రారంభించారు. నెల రోజులపాటు సంతమార్కెట్ జరగగా, గత నెల రోజుల నుంచి బోసి పోయింది. దీనికి ప్రధాన కారణం సంతమార్కెట్‌కు కూరగాయల, పండ్ల వ్యాపారులతోపాటు మటన్‌మార్కెట్, గొర్రెల వ్యాపారులు, చేపల మార్కెట్, వక్క, ఆకులు, ప్రావిజన్ స్టోర్, బట్టల వ్యాపారం, హోటళ్లవారు సరిగా కలవకపోవడం, మరీ ముఖ్యంగా అగళిలో సంతరోజు సైతం కూరగాయలు, పండ్లు, పూల వ్యాపారులు, ప్రావిజన్ స్టోర్, ఆకులు, వక్కలు, కొబ్బరి ఇలాంటి వారు సంత జరుగుతున్న అక్కడికి పోక పోవడంతో సంతమార్కెట్ వెలవెలబోతోంది. ఒక్క ఆదివారం రోజు మాత్రం అన్ని వర్గాల అగళి వ్యాపారస్తులు సంతమార్కెట్‌లో వ్యాపారాలు నిర్వహించుకుంటే సంతమార్కెట్ విజయవంతం అవుతుంది. కానీ ఆ దిశగా ఎవరూ ఆలోచించలేదు. ముఖ్యంగా మార్కెట్‌లో నీడ, వసతి, నీటి సౌకర్యాలను పంచాయితీ శాఖ వారు ఏర్పాటు చేసినా కూడా ఆ సంతమార్కెట్ కలవడం లేదు. కొందరి స్వార్థం వల్ల పురాతనమైన సంతమార్కెట్ జరగక బోసి పోయింది. సంత మార్కెట్ జరిగితే పంచాయితీకి కొద్దోగొప్పో ఆదాయం వస్తే పంచాయితీ అభివృద్ధికి కృషి చేయవచ్చు. కానీ అలా ఆలోచించకుండా ఎవరి దారి వారిదే అని ఇలా చేస్తుండటంతో అటు ఆదాయం లేక సంతమార్కెట్ జరగక పురాతనమైన సంత పూర్తిగా పడిపోయింది. కోవిడ్ తర్వాత ప్రారంభించిన సంతమార్కెట్ అటు మూడునాలుగు నెలలు బాగా జరిగే వరకు సుంకాలు వసూలు చేయమని పంచాయితీ వారు చెప్పినా కూడా కొందరి స్వార్థం వల్ల పురాతనమైన మార్కెట్ జరగక మూలన పడిపోయింది. ప్రజా ప్రతినిధులు, ప్రజలు రైతులు అవగాహన చేసుకుని సంతమార్కెట్ జరుపుకుంటే ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది.

## శంకర గల్లులో ఘనంగా కెంపెగౌడ జయంతి



కెంపేగౌడ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

మండలంలోని శంకరగల్లు గ్రామంలో కెంపేగౌడ జయంతి ఉత్సవాలను కుంచిటిగా ఒక్కలిగా కులస్తులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కెంపేగౌడ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామ మహిళలు జ్యోతుల ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంచిటిగ వక్కలిగ సంఘం అధ్యక్షుడు,రొళ్ళ జడ్పీటీసీ అనంతరాజు,కెఎన్ పల్లి సురేష్,గుడిబండ వైకాపా మండల కన్వీనర్ డిఎల్ యంజారేగౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ క్రమంలో వారు మాట్లాడుతూ కుంచిటిగ కులస్థుల అభివృద్ధికి కెంపేగౌడ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జయమ్మ, నరేంద్ర, మాజీ ఎంపిపి అశ్వత్థామప్ప, రొళ్ళ వైకాపా మండల కన్వీనర్ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణప్ప,మనోహర్ లాయర్ రంగనాథ్,నాగన్న పాల్గొన్నారు.

## పాతపాళ్యంలో తాగునీటికి బోరు ఏర్పాటు



బోరులో నుండి నీరు పుష్కలంగా వస్తున్న దృశ్యం

**కనగానపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

ఆదివారం మండల పరిధిలోని పాతపాళ్యం గ్రామ పంచాయతీ నందు త్రాగునీటీ సమస్య ఉండడంతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కు గ్రామ సర్పంచ్ పూజారి రాజాకృష్ణ తెలపడం తో వెంటనే స్పందించి బోరు వేయించారు. రెండున్నర ఇంచు నీరు పుష్కలంగా పడడంతో బోరు ,మోటార్ వేయించి నీళ్లు అందించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కార్డెన్ సర్చ్ నిర్వహించిన పోలీసులు



చిల్లకొండాయపల్లి గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్న డి.ఎస్.పి హేమంత్ కుమార్



చిల్లవారి పల్లి గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్న ఎస్సై కృష్ణవేణి

**తాడిమర్రి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

సత్యసాయిజిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు చేసి,అల్లర్లు గొడవలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టిన పోలీసులు ఈ రోజు ధర్మవరం డీఎస్పీ హేమంత్ తాడిమర్రి మండలం కాటి కోటేశ్వర స్వామి దేవాలయంలో జరిగే శివరాత్రి ఉత్సవాలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముందస్తు జాగ్రత్తలు పోలీసులు చేపట్టారు. ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ పర్యవేక్షణలో చిల్ల కొండయ్య పల్లి గ్రామంలో కార్డాన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి ఆధ్వర్యంలో చిల్లవారి పల్లి గ్రామంలో పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా అల్లర్లు జరగకుండా కార్డెన్ సెర్చ్ నిర్వహించి అనుమానస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాల పై ప్రత్యేక దృష్టి సాధించారు. గొడవలు అల్లర్లు సృష్టించే వాళ్లను ఉపేక్షించే పరిస్థితి లేదు అని అటువంటి వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కృష్ణవేణి తెలిపారు. గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లకుండా అందరూ ఈ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని డి.ఎస్.పి సూచించారు.

## వైఎస్ఆర్సిపి ఆత్మీయ సమ్మేళనం



వైఎస్ఆర్సిపి పార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

**కళ్యాణదుర్గం రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మండలం గోళ్ళ గ్రామంలో ఆదివారం రోజున వైఎస్ఆర్సి పి పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో.కళ్యాణదుర్గం మండల అధ్యక్షులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు .వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ శ్రీ తలారి రంగయ్య ఎమ్మెల్సీ మంగమ్మ మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎల్ ఎం మోహన్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి సీనియర్ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి తలారి వెంకటేశులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్ కుమార్ జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు వివిధ సంఘాల నాయకులు లీడర్లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## శ్రీకృష్ణదేవరాయల వారోత్సవాలు

**కనేకల్లు ప్రభాతవార్త ఫిబ్రవరి 23**

తెలుగు భాష ఔన్నత్యాన్ని కంద ఖండాలకు చాటిన మహోన్నతుడు శ్రీకృష్ణదేవరాయల్ అని శ్రీకృష్ణదేవరాయల జయంతి వారోత్సవాల్లో కనేకల్ బలిజ సంఘం నాయకులు అన్నారు శ్రీకృష్ణదేవరాయల జయంతి వారోత్సవాల్లో భాగంగా కనేకల్లు బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కనేకల్ సంఘం అధ్యక్షులు ముక్త ము మురళి గౌరవ అధ్యక్షులు రాపా ప్రకాష్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల పాలనలో ప్రజలు ఎలాంటి కష్టాలు పడకుండా సుఖసంతోషాలతో జీవించారు అన్నారు శ్రీకృష్ణదేవరాయల సామ్రాజ్యమైన హంపి నందు వజ్రాలు రాసులుగా పోసి విక్రయించేవారు అన్నారు వారి కట్టడాలు శిలా నైపుణ్యాలు నేటికీ హంపిలో కన్ను ల విందగా దర్శనమిస్తున్నాయి అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు ఆంధ్ర కేరళ తమిళనాడు కర్ణాటక విద్యా రాష్ట్రంలో కూడా గొప్ప గొప్ప దేవాలయాలు నిర్మించి సనాతన ధర్మాని తరతరాలకు గుర్తుండేలా చేశాడన్నారు. నేటికీ రాయల గొప్పతనం రాయల కీర్తి రాయల పాలన 500 సంవత్సరాల పైబడిన ఇంకను కీర్తిస్తున్నారంటే వారి పాలన ఎలా కొనసాగిందో చెప్పనక్కర్లేదు అన్నారు. శ్రీకృష్ణదేవరాయలను ఆదర్శంగా తీసుకుని మనమంతా ఆయన అడుగుజాడల్లో నడుచుకుందాం అన్నారు ఈ కార్యక్రమంలో బలిజ అధ్యక్షులు ముక్తము మురళి. ఉపాధ్యక్షులు నాగిరెడ్డిపల్లి బొట్టు ప్రసాద్. ప్రధాన కార్యదర్శి దత్త రాజేష్ కోశాధికారి గుడి గుండ్ల దాసరి గంగాధర సంయుక్త కార్యదర్శి కుమార్ గౌరవ అధ్యక్షులు రాపా ప్రకాష్ సద్దుల తిప్పేస్వామి దత్తా వెంకటేశులు మాజీ కోశాధికారి సద్దుల గోవిందరాజులు దత్త తిప్పే స్వామి ఏలంజి రాఘవేంద్ర చిక్కన్న సుధాకర్ పాల్గొన్నారు

## పట్టణంలో రెండు రోజులు నీటి సరఫరా బంద్

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

పట్టణానికి నీటి సరఫరా అయ్యే తంబాపురం వాటర్ ప్లాంట్ నందు అగ్ని ప్రమాదం జరగడం వలన విద్యుత్ లైన్లు పూర్తిగా కాలిపోవడం జరిగిందని, అందువలన 24వ, 25వ తేదీలలో నీటి సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ఓ ప్రకటన లో తెలిపారు. నీటి అంతరాయం జరిగిన చోట రెండు రోజుల్లో మరమ్మతులు పూర్తి చేసిన నీటి సరఫరా యధాతంగా చేయడం జరుగుతుందని పట్టణ ప్రజలు సహకరించాలని కమిషన్ తెలిపారు.

## వడిత్య శంకర్‌నాయక్‌ను తక్షణం రిమాండ్‌కు పంపాలి

**- తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు నాయక్**

**రామగిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

శనివారం వ్యభిచార గృహంలో అరెస్టు అయినటువంటి మాజీ ఎస్టీ కమిషన్ మెంబర్ వడిత్య శంకర్‌నాయక్‌ను తక్షణం రిమాండ్‌కి తరలించాలని అలాగే ఎస్టీ కమిషన్ మెంబర్ పదవిని అడ్డం పెట్టుకొని పుట్టపర్తిలోని సత్యసాయి ఆసుపత్రి ఎదురుగా ఒక అమాయక గిరిజనుడు బెదిరించి స్థలమును కబ్జా చేశారని అలాగే ఎస్టీ కమిషన్ మెంబర్ అనే పదవిని అడ్డం పెట్టుకొని విచ్చల విడిగా ఆర్టీసిలో ప్రైవేట్ బస్సులను పెట్టడం తిరుపతిలోని హాథీరాం మందిరం భూములను కబ్జా చేయడం, అనేక మందికి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేయడం, ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ చేయిస్తాను, వంటి అనేక ఘరానామోసాలకు వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంలో వడిత్య శంకర్‌నాయక్ పాల్పడ్డారని కాబట్టి తక్షణం ఇతనిపై సిఐడి విచారణ జరిపి ఇతని ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



పూర్వవిద్యార్థుల సమ్మేళన దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి, 23, ప్రభాతవార్త**

చెన్నేకొత్తపల్లి మండలంలోని మేడాపురం గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో 1997-98 నుండి2001-02 బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదిక మీద ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా, అప్పటి విద్యార్థులకు వారికి చదువు నేర్పిన ఉపాధ్యాయులు, విద్యార్థులు కుటుంబ సభ్యులతో సమావేశంలో పాల్గొన్నారు, ముందుగా విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు ఒకరినొకరు కరచాలను చేసుకుంటూ నాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుని వారి స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. తాము చదివిన పాఠశాలకు ఎంతో కొంత మంచి చేయాలన్న ఉద్దేశంతో వారు రేకుల షెడ్డు ఏర్పాటు చేశారు, ఉపాధ్యాయులు పూర్వపు విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసిఅందరూ సహపంక్తి భోజనం చేశారు, సాయంత్రం వరకు వారు కుషి కుషీగా కాలక్షేపం చేశారు అనంతరం గురువులను ఘనంగా ఊరేగింపుగా తీసుకువెళ్లి వారి స్వగ్రామాలకు చేర్చారు.

## పాము కాటుతో బాలిక మృతి

**చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**



ప్రీతి (ఫైల్ ఫోటో)

ఇంటి ముందు ఆడుకుంటూ, చిన్నారి పాము కాటుక గురై మృతి చెందిన ఘటన మేడాపురం గ్రామంలో చోటుచేసుకుంది, వివరాలు మేరకు, మేడా పురం గ్రామానికి చెందిన,కనుముక్కల శేఖర్,విశాల దంపతుల కుమార్తె ప్రీతి, (8) సంవత్సరాలు,శనివారం, సాయంత్రం తోటి పిల్లలతోపాటు ఇంటి ముందు ఆడుకుంటుండగా పాముకాటుకు, గురైంది, విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు చికిత్స నిమిత్తము పుట్టపర్తి, హాస్పిటల్ కు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారని చిన్నారి తల్లిదండ్రులు తెలిపారు, ప్రీతి మేడాపురం తూర్పు బావులు ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతూ ఉండేది, ముద్దుల కుమార్తె అనుకోకుండా మృతి చెందడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా వి లపించారు, విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి చిన్నారి మృతదేహాన్ని సందర్శించి కంటనీరు పెట్టి నివాళులు అర్పించారు.

## ఇంటింటి ద్వారా చెత్త సేకరణ పై అవగాహన




చెత్త సేకరణ చేస్తున్న దృశ్యం

**అమరాపురం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం మేజర్ గ్రామపంచాయతీ యందు ఇంటింటి ద్వారా చెత్తసేకరణ కార్యక్రమాన్ని ఆదివారం ఈ ఓ ఆర్ డి నాగమని, గ్రామ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనం ద్వారా తడి పొడి చెత్తను సేకరించడం తో పాటు పారిశుద్ధ్య కార్మికులకు గ్రామంలోని ప్రతి వాడలోను మహిళలు తమ చెత్తబుట్టల ద్వారా వ్యర్థపదార్థాలను అందించి పారిశుద్ధ్య నిర్మూలనకు సహకరించాలని కోరారు. అనంతరం ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాన్ని సందర్శించారు. ముఖ్యంగా చెత్త నుండి సంపద తయారు చేయడం పై పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కల్పించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి



శుభకార్యం లో పాల్గొన్న దృశ్యం

**అమరాపురం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలోని టిటిడి కళ్యాణమండపం నందు కాంగ్రెస్ నాయకుడు విశ్వనాథ్ కుమారుడు మరియు ఆలదపల్లిశ్రీనివాస్ కుమార్తె వివాహ వేడుకల కార్యక్రమం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులుయంజారప్ప,వీరాపురం శ్రీనివాస్, నాగేంద్రప్ప, జెకే నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

**అగళి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

ఎస్‌పిడిఎస్ ఆదేశాల మేరకు అగళి ఎస్సై వీరేష్ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇన్సూరెన్స్ చేయించాలని రికార్డులను పక్కాగా ఉంచుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడప రాదని తెలిపారు. వీరి వెంట ఏఎస్ఐ బషీర్ ఉన్నారు.

## ఇంటింటికీ చెత్త సేకరణ పై అవగాహన

**కనగానపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

మండల పరిధిలోని దాదులూరు గ్రామంలో ఆదివారం ధర్మవరం డివిజన్ డిఎల్పిఓ శివకుమారి తో పాటు ఎంపీడీవో అనీల్ కుమార్ తో కలిసి గ్రామం లోని ఇంటింటికి వెళ్లి చెత్తను రోడ్డుపైకి పారవేయకుండా క్లాప్ మిత్రలు చెత్త సేకరణకు వచ్చినప్పుడు వారి బండి లోకి ఆ చెత్తను వేయాలని వారు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మన్నల ఈశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి వెంకటరాముడు క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.



పనులను పర్యవేక్షిస్తున్న డి ఎల్ పి ఓ శివకుమారి

03ATP23_03ATP23.qxd 23-02-2025 PM 11:33 Page 1



## 2న ఏపిజిఈఏ రాష్ట్ర ప్రథమ మహా సభ

### - పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయండి - జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి రామునాయక్ పిలుపు


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మార్చ్ రెండవ తేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభను శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో నిర్వహి స్తున్నట్లు జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రామునాయక్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని సంఘం జిల్లా కార్యాలయంలో ఎపిజిఇఎ ఈసీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర మహా సభకు ముఖ్య అతిథులుగా ఎపిజిఇఎ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్ హాజరవు తారన్నారు. కావున ఈ రాష్ట్ర మహాసభకు అనంతపురం జిల్లాలోని ప్రతి తాలుకా నుంచి ఎపిజిఇఎ సభ్యులందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిజిఇఎ అసోషియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, నగర అధ్యక్షులు రఫి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజి నేయులు, శింగనమల అధ్యక్షులు శ్రీరాములు, కళ్యాణదుర్గం అధ్యక్షులు నాగరాజు, తాడిపత్రి రాయదుర్గం, ఉరవకొండ అధ్యక్షులు, కళ్యాణదుర్గం కార్యదర్శి వేణు, నాయకులు ఈశ్వరయ్య, కలాం, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న కదిరిలో ప్రత్యేక విద్యుత్ అదాలత్

### - విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మోసెస్

కదిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో ఈ నెల 25న ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జక్యూటివ్ ఇంజినీర్ మోసెస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న మంగళవారం ఉదయం 11 :30 గంటలకు విద్యుత్‌శాఖ కార్యాలయ ఆవరణంలో ప్రత్యేక విద్యుత్ అఆదాలత్ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ఛైర్‌పర్సన్ విశ్రాంత న్యాయ మూర్తి శ్రీనివాస ఆంజినేయమూర్తి, ఆర్థిక సభ్యులు కె.రామ్మోహన్‌రావు, సాంకేతిక సభ్యులు ఎల్ అంజనీకుమార్‌లు హాజరు అవుతారని, కదిరి ఆపరేషన్ డివిజన్ పరిధిలోని కదిరి పట్టణం, కదిరి తూర్పు, పడమర డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి సిజిఆర్ ఎఫ్‌కు చెందిన అధికారులు, సిబ్బంది ఈ అదాలత్‌కు హాజరు అవుతారన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు తమ పరిష్కారం కాని దీర్ఘకాలిక సమస్యలను లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసి, సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## సీడాన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25న (మంగళవారం) జాబ్ మఏళా నిర్వహించడం జరుగుతుందని ఏపి మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ కార్యనిర్వహక సంచాలకులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం, కోర్టు రోడ్, అనంతపురం, ప్రభుత్వ పాలి టెక్నిక్ కాలేజ్, రాయదుర్గంలో జాబ మేళాలు నిర్వహించబడునని తెలిపా రు. ఇతర వివరాకలు 9849901138లో సంప్రదించాలన్నారు.

## కక్కలపల్లి గ్రామంలో తడి పోడి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కోసం ప్రత్యేక డ్రైవ్ - యు.హిదయతుల్లా.


కక్కలపల్లిలో ప్రజల నుంచి తడి,పోడి చెత్తను సేకరిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి23ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామంలోని ప్రజలకు తడిపోడి చెత్త సేకరణపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం,కమిషనర్,ఎమ్మెల్యే పరిటాల సునీత,జిల్లా కలెక్టర్, డిపిఒ గ్రామంలో శని,ఆదివారం రెండురోజులు పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రామంలోని ప్రతి ఇంటీకి వెళ్లి ప్రజల నుంచి తడి,పోడి చెత్తను సేకరించాలని ఆదేశించడంతో వారి ఆదేశాల మేరకు ఆదివారం రెండవరోజు కక్కలపల్లి గ్రామంలోని ప్రతి ఇంటీకి పంచాయితీ కార్మికులతో కలసి వెళ్లి ప్రజల నుంచి తడి,పోడి చెత్తను వేరు వేరుగా సేకరించి వాటీని గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి అక్కడ ఆ చెత్తను ఎరువుగా తయారు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎ.నారాయణపురంలో తడి పోడి చెత్త పై ప్రత్యేక డ్రైవ్.

### గ్రేడ్ I పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్‌బాబు.


ఎ.నారాయణపురంలో ప్రజల నుంచి తడి,పోడి చెత్తను సేకరిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి23ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఎ.నారాయణపురంలో తడి పోడి చెత్త సేకరణపై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శి ప్రవీణబాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం,కమిషనర్,జిల్లా కలెక్టర్, గ్రామంలో శని,ఆదివారం రెండురోజులు పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రామంలోని ప్రతి ఇంటీకి వెళ్లి ప్రజల నుంచి తడి,పోడి చెత్తను సేకరించాలని ఆదేశం చడంతో వారి ఆదేశాల మేరకు రెంవడరోజు ఆదివారం ఎ.నారాయ ణపురం గ్రామంలోని ప్రతి ఇంటీకి పంచాయితీ కార్మికులతో కలసి వెళ్లి ప్రజల నుంచి తడి,పోడి చెత్తను వేరు వేరుగా సేకరించి వాటీని గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించడం జరిగిందన్నారు.

## అనంతపురం జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయులకు 40 రోజుల ఉచిత ఆన్‌లైన్ ఆంగ్ల భాష భోధన తరగతులు


రామేశ్వర్‌గౌడ్ ని శాలువాతో సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా డిఇఓ ప్రసాద్‌బాబు సహకారంతో విల్ టు కెన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్ రామేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ఉపాధ్యాయులకు 40 రోజుల ఉచిత ఆన్‌లైన్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా ఒక రోజు ఓరియెంటేషన్ కార్యక్రమంను స్థానిక లలిత కళాపరిషత్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, ట్రైనర్ రామేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఈ తరగతుల ముఖ్య ఉద్దేశ్యం గవర్నమెంట్ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి కూడా తెలుగు మాట్లాడినట్టు ఇంగ్లీష్ మాట్లాడేలా చేయడం అన్నారు. ఈ కార్యక్రమంలో సహకారం అందించిన ఉపాధ్యాయులు రమణ, సరళ, శ్రీదేవి, అనురాధ, రమణరెడ్డి, నాగరాజు, వీర ఓబులు, సురేంద్రకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు అందరూ రామేశ్వర్‌గౌడ్‌ని శాలువాతో సత్కరించారు.

## నేడు నాగలగుడ్డం పాతూరు ఆంజినేయస్వామి విగ్రహ ప్రతిష్ట


ఆంజినేయస్వామి విగ్రహం


శివలింగం


అందమైన రూపంలో నందీశ్వరుడు

శింగనమల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

నేడు (సోమవారం) మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామంలో దాదాపు 200 సంవత్సరాల క్రితం వెలిసిన పాతూరు నాగలగుడ్డం ఆంజినే యస్వామి విగ్రహ ప్రతిష్ట చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల అందరి సహకారంతో సోమవారం ఉద యం 9 నుంచి 12 గంటల వరకు మొదట ఆంజినేయస్వామి విగ్రహం, శివలింగం అనంతరం నందీశ్వరుడు, నవగ్రహాలను ప్రతిష్ట చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. కావున ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నాగలగుడ్డం గ్రామస్తులు కోరారు.

## బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి


బాధితున్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

రాప్తాడు మండల గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకుడు చిరుతల నాగేంద్ర గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, చిరుతల నాగేంద్ర నివాసానికి వెళ్లి పరామర్శించి దైర్యంగా ఉండాలని న్ని విధ్యాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## మర్రిమాను మహాశివరాత్రి వేడుకలు

నంబులపూలకుంట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

నంబులపూలకుంటమండల పరిధిలోని ప్రపంచ ప్రసిద్దిగాంచిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద మహాశివరాత్రి జాగరణ మహోత్సవాలను, ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తారు. శివరాత్రి సందర్భంగా మంగళవారం రాత్రి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మర్రిమాను వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారులు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు.

## రాజకీయ ఉద్దండుడు జేసీ.దివాకర్‌రెడ్డి

### - ఘనంగా జేసీ.దివాకర్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు - జేసీ.దివాకర్‌రెడ్డిని సన్మానించిన టిడిపి రూరల్ కన్వీనర్ తొత్తిరెడ్డి ముసలిరెడ్డి


మాజీ మంత్రి జేసీ.దివాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న తొత్తిరెడ్డి ముసలిరెడ్డి

పామిడి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

రాజకీయాల్లో అపార అనుభవాన్ని గడించిన మాజీ మంత్రి జే.సి.దివాకర్‌రెడ్డి రాజకీయ ఉద్దండుడుగా గుర్తింపును పొందారని టిడిపి రూరల్ కన్వీనర్ తొత్తిరెడ్డి ముసలిరెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి జే.సి. దివాకర్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం టిడిపి రూరల్ కన్వీనర్ తొత్తిరెడ్డి ముసలిరెడ్డి ఆయనను సన్మానిస్తూ జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. రాజకీయాల్లో అపార అనుభవం గడించిన జే.సి.దివాకర్‌రెడ్డి మంచి పరిపాలనాధ్యక్షుడిగా ఖ్యాతిని పొందారంటూ తాడిపత్రి నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా చక్రం తిప్పిన ఆయన మంత్రిగా ఎంపీగా రాష్ట్రాభివృద్ధి ప్రత్యేకించి జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియా డారు. అప్పటి కాంగ్రేష్ ప్రభుత్వంలో రాజశేఖర్‌రెడ్డి తరువాత బలమైన నాయకుడిగా అధిష్టానవర్గం వద్ద మంచి పట్టును సంపాదించి రాష్ట్ర రాజకీయాల్లో తనదైన శైలిలో ముందుకుసాగుతూ జిల్లా రాజకీయాలను సైతం శాసించిన కురువృదుద్దడు జే.సి.దివాకర్‌రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఎంపీగా గెలుపొందిన ఆయన జిల్లా అభివృద్ధికి అహర్నీశలు శ్రమించి ప్రజల్లో అపర భగీరథుడుగా పిలువబడుతున్న జే.సి.దివాకర్‌రెడ్డికి ఆయురా రోగ్యాలను ప్రసాదించాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తొతిరెడ్డి ముసలిరెడ్డి వెల్లడించారు.

## కన్నుల పండులాగా అక్కమ్మగార్ల పరుష.

### భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్ అంజినేయులు యాదవ్.


అక్కమ్మగార్లను దర్శించుకుంటున్న ప్రజలు.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి23ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి గ్రామంలో వెలసిన అక్కమ్మగార్ల పరుష మహాఉత్సవ వేడుకలు కన్నుల పండులాగా సాగింది.ఆదివారం గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అక్కమ్మగార్లకి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం అక్కమ్మగా ర్లకు వివిధ పూలతో ప్రత్యేక ఆలంకరణ చేసి భక్తులకు ధర్శనం కల్పించారు. అమ్మవార్ల దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తి శ్రద్దలతో దర్శించుకుని అక్కమ్మగార్ల అశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. పరుష సందర్భంగా పలువురు అధికారులు,రాచానపల్లి సర్పంచ్ బి.అంజినేయులు యాదవ్, నాయకులు హజరై అమ్మవార్లను దర్పించుకుని అమ్మవార్ల అశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. పరుషకు వచ్చిన భక్తులకు రాచానపల్లి గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్,వైసిపి కార్యకర్తలతో కలసి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ పరుషకు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అక్కమ్మగార్ల పరుషను జయప్రదం చేసి అమ్మవార్ల అశీస్సులు అందుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శుభకార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె


గర్భిణి స్వప్నకు బహుమతి అందచేస్తున్న పల్లె

## సోషలిజం అనివార్యం

### రెడ్ బుక్ సదస్సు లో నాయకుల ఉద్ఘాటన


మాట్లాడుతున్న నాయకులు

అనంతపురం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఈరోజు సిపిఎం నగర కమిటీ అధ్వర్యంలో రెడ్ బుక్ డే రాజ్యం విప్లవం పుస్తకం పై సదస్సును స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ముఖ్య వక్త గా వి.రాంభూపాల్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ రష్యా విప్లవ నేత వి. ఐ. లెనిన్ రాసిన రాజ్యం విప్లవం గ్రంధాన్ని 1917 రాసాడు. 1848 లో మార్క్స్, ఎంగెల్స్ రాసిన కమ్యూనిస్టు ప్రణాళిక ఆధారంగా రష్యాలో విప్లవం ద్వారా కార్మిక రాజ్యాన్ని తెచ్చిన నాయకుడు లెనిన్. రాజ్యం ఏర్పాటు లేని కాలం ఆదిమ కమ్యూనిస్టు సమాజంలో ఉన్నది. ఇతరుల శ్రమ ద్వారా వచ్చిన మిగులును కాపాడు కోవ డం కోసం రాజ్యం, రాజ్యాంగ యంత్రాంగం ఏర్పడింది. బానిసలకుబానిస యాజమాన్యాలకు, భూస్వాములకు కూలీలకు, పెట్టుబడి దారులకు వేతన కార్మికులకు మధ్య వర్గ వైరుధ్యాతో ఉన్న సమాజంలో దోపిడీ దారులకు రక్షణ కోసం రాజ్యం ఏర్పడింది. రాజ్యాన్ని కాపాడడానికి రాజ్యాంగ యం త్రాంగం చట్టసభలు, కార్యవర్గం, పోలీస్, కోర్టులు,జైళ్లు లాంటివి పుట్టుకొచ్చా యి. లాభాల కోసం తమ సరకులను దేశదేశాలకు విస్తరించడం. కార్మికుల శ్రమను దోచుకొని సరకులను సృష్టిస్తారు. ప్రజల బికారులుగా చేసి సంపద కొద్ది మంది చేతుల్లోకి పోతుంది. అనివార్యంగా తిరుగుబాటు వస్తుంది. దోపిడీ లేని సమాజం సోషలిజం వసు_ంది. కార్మిక, రైతు, ఇతర వర్గాల ప్రజలను ఐక్యం చేసి దోపిడీ కి వ్యతిరే కంగా పోరాడాల్సిన అవసరం ఆసన్నమవి తుందని అన్నారు. ఈ సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు నాగేంద్ర కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు వెంకట నారాయణ, ముత్తుజా,ఎ జీ రాజ్మోహన్,నగర కమిటీ సభ్యులు మసూద్,రాజు, ఎర్రిస్వామి, లక్ష్మీ నారాయణ, లక్ష్మీ నరసమ్మ, వెంకట్, అశ్విని,హనుమంత రాయుడు, తిరుమలేశుని, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు,

## గ్రామ ప్రజలు తడి,పోడి చెత్తపై అవగాహన కలిగి ఉండాలి.

### ఎంపిడిఓ,ఈఓఆర్‌డీ,సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి.


ఆకుతోటపల్లిలో ప్రజల నుంచి తడి,పోడి చెత్తను సేకరిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,ఫిబ్రవరి23ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి,ఇటుకలపల్లి గ్రామ ప్రజలందరు తడి,పోడి చెత్త పై అవగాహన కలిగి ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఓ దివాకర్,ఈఓఆర్‌డీ వెంకటనాయుడు,గ్రామ సర్పంచ్ గురుప్రసాద్, గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శి అశోక్‌బాబు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం,కమిషనర్ గ్రామంలో శని,ఆదివారం రెండురోజులు పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రామంలోని ప్రతి ఇంటీకి వెళ్లి ప్రజల నుంచి తడి,పోడి చెత్తను సేకరించాలని ఆదేశించడంతో వారి ఆదేశాల మేరకు రెండవరోజు ఆదివారం ఆకుతోటపల్లి,ఇటుకలపల్లి గ్రామాలోని ప్రతి ఇంటీకి పంచాయితీ కార్మికులతో కలసి వెళ్లి ప్రజల నుంచి తడి,పోడి చెత్తను వేరు వేరుగా సేకరించి తడి,పోడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించి గ్రామంలోని ప్రజల నుంచి తడి,పోడి సేకరించి వాటీని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించడం జరిగిందన్నారు.అనంతరం గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రంను పరిశీలించి, గ్రామంలో పి4 సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నీ ఇళ్లు..నీ కుటుంబమే ముఖ్యం కాదు

### -గ్రామ పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి


సజ్జలదిన్న ఇన్‌చార్జ్ కేశవరెడ్డితో చర్చిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి


పనులను పరిశీలిస్తున్న జె.సి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మనం బ్రతుకుతున్నామంటే ఆ బ్రతుక్కు ఒక అర్థం పరమార్థం వుండాలని నీ ఇళ్ల నీ కుటుంబమే కాదు గ్రామ పరిసరాలను కూడా పరిశుభ్రంగా వుంచుకోవడం మన బాధ్యతని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణాన్ని పరిరక్షించి శుభ్రంగా వుంచాలన్నదే ఆయన దృఢసంకల్పం. అయితే గ్రామాలను కూడా పట్టణానికి ధీటుగా పచ్చదనం, పరిశుభ్రతలో తీర్చిదిద్దడానికి సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామంలో ఆదివారం కౌన్సిలర్లు, సజ్జలదిన్నె ఇన్‌చార్జ్ కేశవరెడ్డి, మాజీవైస్‌చైర్మన్లు, జె.సి ప్రభాకర్‌రెడ్డి అందరూ కలిసి ఉదయాన్నే స్వచ్ఛ సజ్జలదిన్నె అనే కార్యక్రమంతో రోడ్లలో వున్న చెత్త చేదారాన్ని పరకపట్టుకుని ఊడ్చారు. రోడ్డు పక్కన వున్న కాలువలను సైతం ఆక్రమించేసి హోటల్, కిరాణ దుకాణాలు నిర్వహించే యజమానులపై గ్రామ పంచాయతీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో కాలువలపై వున్న ఆక్రమణలు తొలగించారు. వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసులు తమ బాధ్యతలను నిర్వహించారు. మరి కొందరైతే తాము తెలియక కట్టుకున్నటువంటి ఆక్రమణలను తామే సొంతంగా తొలగించుకుంటున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా రుణపడి వుంటానని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి తెలియచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సూచనలు, ఆదేశాల మేరకు గ్రామాలను శుభ్రంగా వుంచుకోవాలని అలాగే ప్రతి గ్రామం ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించి పరిశుభ్రతలో భాగస్వాములు అవ్వాలని అలాగే సహకరిస్తున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సజ్జలదిన్నె ఇన్‌చార్జ్ కేశవరెడ్డి, గోపాల్‌రెడ్డి, మిద్దె సంజీవరెడ్డి, కాంట్రాక్టర్ హరినాథ్‌రెడ్డి, సంజీవపురం పవన్, వార్డు కౌన్సిలర్లు, గ్రామ పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలకు జె.సికి ఆహ్వానం


: జె.సి ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని అంబాభవానినగర్‌లో వెలసిన శ్రీఅంబాభవాని దేవాలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి వేడుకలకు రావాలని స్వకులసాలి సమాజ సభ్యులు ఆదివారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందచేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. మూడు రోజుల పాటు ఈ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో స్వకులసాలి సమాజం స్టేట్ ప్రెసిడెంట్ కాంబ్లె నాగేష్, తాడిపత్రి స్వకులసాలి సమాజం ప్రెసిడెంట్ కేందోలే చంద్రశేఖర్, జిందే నాగేశ్వరరావు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి మార్గం ఆధ్యాత్మికవేత్త తులసిరెడ్డి


కార్యక్రమంలో పాల్గొన్న తులసిరెడ్డి, భోగతి నారాయణరెడ్డి, తదితరులు

యల్లనూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి మార్గమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శ్రీజగద్గురు ఆదిశంకరాచార్య భాగవత సమాజం వారి ఆధ్వర్యంలో యల్లనూరు మండలంలోని వెన్నపూసపల్లి గ్రామంలో ఆదివారం భాగవత సప్తాహం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు ఎన్.తులసిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ఆధునిక మానవుడు అన్నీ వుండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు. ఈ పరిస్థితిలో భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. శ్రీమన్నారాయణుని దశావతారం లీలాగాథా వైభవం శ్రీమద్ భాగవతం అన్నారు. ప్రహ్లాదుడు, ధ్రువుడు, అంబరీషుడు, ముచికుందుడు, కుచేలుడు. బలి, తదితర భక్తుల గాథలు ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్ష శాస్త్రమే భాగవతం అని తులసిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో భోగతి నారాయణరెడ్డి, బాలకృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, శ్రీనివాసరావు, భోగతి బాలనాగమ్మ, చెన్నకేశవరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, అయిచర్ రమణ, నాగరాజు, వినయ్, పెద్దసంఖ్యలో భాగవతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

---

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని గొల్లవారిపల్లిలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ శెట్టివారి జయచంద్ర కోడలు స్వప్న శ్రీమంతం శుభకార్యక్రమంలో ఆదివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. గర్భిణి స్వప్నకు బహుమతి అందచేసి అక్షింతలు తలపై చల్లి పండంటి బిడ్డకు జన్మనివ్వాలని పల్లె ఆశీర్వదించారు. జయచంద్ర భార్య భారతి, కుమారుడ కిరణ్ ఇతర కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలుకరించారు. పల్లె వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## వివాహాలకు హాజరైన రమేష్‌రెడ్డి


వధూవరులతో రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పద్మావతి కళ్యాణమండపం, బొజ్జయ్య ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## అశ్వత్థంలో మజ్జిగ, చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం

పెద్దవప్పూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మండలంలోని చిన్నంవ్పూరులోని పెన్నానది తీరాన వెలసిన అశ్వత్థం క్షేత్రం ఆవరణలో ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రంతో పాటు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తిరుణాల సందర్భంగా మాఘమాసం నాలుగు ఆదివారాల పాటు భక్తుల సౌకర్యార్థం మజ్జిగ, చలివేంద్రాలను ఏర్పాటు చేసి భక్తుల దాహార్తి తీర్చారు. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ గౌరవాధ్యక్షులు శ్రీహరి, కన్వీనర్ నారబోయిన శంకర్, సభ్యులు పెద్దయ్య, నారాయణ, శంకర్‌యాదవ్, నల్లమ్మ, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన వ్యవసాయ విధానాల పరిశీలనకు వెళ్లిన యాడికి మండల రైతులు

యాడికి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

రాప్తాడు సమీపాన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రైతు బడి అగ్రిషోకు యాడికి మండలం నుండి రైతులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో అత్యాధునిక వ్యవసాయ పరికరాలను 300 కంపెనీలకు చెందిన 700 వ్యవసాయ అధునాతన పరికరాలను రైతు బడి అగ్రి షోలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ వ్యవసాయ అధునాతన పరికాలను సందర్శించడానికి యాడికి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఉద్యానవ, వ్యవసాయ రైతులను రైతుబడి అగ్రిషో కార్యక్రమంలో అధునాతన పరికరాలను సందర్శించడానికి ఉప్పలపాడు గ్రామ పంచాయతీ రైతులను క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి తన సొంత ఖర్చుతో బస్సు ఏర్పాటు చేసి రైతుబడి అగ్రిషోకు రైతులను పంపించారు. రాబోవు రోజుల్లో ఇలాంటి అధునాతన పరికరాలతో వ్యవసాయం పెద్ద స్థాయిలో ఉప్పలపాడు గ్రామ పంచాయతీలో సాగు చేసేలాగా పరిసర ప్రాంతాల రైతులకు తమవంతు కృషి చేస్తామని చవ్వా గోపాల్‌రెడ్డి తెలిపారు.

## జైశ్రీరామ్ శ్రీహరి సత్సంగ్ సమితి గ్రామ సమ్మేళనం

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : మండలంలోని చౌడేపల్లి గీతామందిరం వద్ద ఆదివారం జైశ్రీరామ్ శ్రీహరి సత్సంగ్ కదిరి అంచల్ సమితి అధ్యక్షులు రాధాకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ.... హిందూ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన సమయం అసన్నమైందన్నారు. పాశ్చాత్య వ్యామోకడలతో హిందూ సమాజం అటూ వైపు వెళుతోందన్నారు. ప్రతి గ్రామాంలో భజనబృందాలుగా ఏర్పడి హిందూసం ప్రదాయ పద్ధతులను నేటి సమాజానికి తెలియచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓడిసి సంచ్ సమితి అధ్యక్షులు కృష్ణమూర్తి, దక్షిణాంధ్ర సంభాగ అభియాన్ ప్రముఖ్ తిరుపాలు, పి సంస్కార్ సహదేవుడు, అంచల్ సాదక్ సుబ్బరాయుడు, ప్రసాద్, సంచ్ ప్రముఖులు, సంచ్ సాధకులు, వివిధ భజన బృందాలు పాల్గొన్నాయి.

04ATP23_04ATP23.qxd 23-02-2025 PM 11:01 Page 1



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోండి

**- పిఎంజేపవై చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన - పిఎం అనుచిత్ జాతి అభ్యుదయ యోజన కింద రుణాల మంజూరు - సీఎం చంద్రబాబు పొదుపు సంఘాలు తీసుకురావడం వలనే ఎంతో మేలు జరుగుతోంది - షెడ్యుల్ కులాల వారికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్న సునీత**

రాప్తాడు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచిం చారు. ప్రధానమంత్రి అనుచిత్ జాతి అభ్యుదయ యోజ న(పిఎంజెఏవై) పథకం కింద రాప్తాడు నియోజకవర్గంలో పలువురు మహిళలకు రుణాలు మంజూరయ్యారు. ఇందుకు సంబంధజంచిన చెక్కును ఎమ్మెల్యే సునీత తన క్యాంపు కార్యా లయంలో అందజేశారు. అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తా డు మండలాల్లోని షెడ్యూల్ కులాల లబ్దిదారులకు పిఎం జేఏవై పథకం కింద 8 మందికి 12 లక్షల రూపాయల నిధులు మంజూ రయ్యా యి. ఇందులో ప్రతి యూనిట్‌కు 50వేల రూపాయల సబ్సిడి ఇవ్వను న్నా రు. యూనిట్ మొత్తం విలువలో 10శాతం లబ్దిదారుడు చెల్లిం చగా, తక్కిన మొత్తాన్ని యూనిట్ విలువను బట్టి రుణం రూపంలో అంది స్తారు. ఈ రుణం మొత్తాన్ని సున్నా వడ్డితో 24వాయిదాలలో లబ్దిదారుడు చెల్లిం చాల్సి ఉంటుంది. రుణాల లబ్దిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు కేంద్ర ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. మమిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళా సంఘాలను ఏర్పా టు చేశారని, ఇది వారిని స్వయం ఉపాధి వైపు నడిపించడమే కాకుండా ఎన్నో రకాలుగా ఉపయోగపడు తోందన్నారు. సంఘాలలోని షెడ్యూల్ కులా ల మహిళల అభ్యున్నతి కోసం సున్నా వడ్డీతో, సబ్సిడితో కూడిన రుణాలను మంజూరు చేశారన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. రుణాలు క్రమం తప్పకుండా చెల్లించాలని సూచి ంచారు. మహిళలు తీసుకున్న ప్రతి రుణం ద్వారా వ్యాపారం, ఇతర వాటిల్లో రాణించాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో ఇంకా ఎక్కువ మొత్తంలో సబ్సిడి రుణాలు మంజూరయ్యేలా చూస్తామన్నారు. షెడ్యూల్ కులాల వారికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.




చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యాలు

# లేపాక్షిలో 25 నుండి మహాశివరాత్రినబ్రహ్మోత్సవాలు ప్రారంభం

**- బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు - పర్యాటకులకు సౌకర్యాలు కల్పిస్తాం - లేపాక్షి ఆలయ కమిటీ ఛైర్మన్ కరణం రామానందన్, ఇఒ నరసింహమూర్తి**

లేపాక్షి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా పాప నాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 25 నుండి మార్చి 1వతేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రామానందన్, ఆలయ కార్యనిర్వణాధికారి నరసింహమూర్తి పేర్కొన్నారు. గతంలో కంటే ఘ నంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుం దన్నారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆలయంలో వివిధ రకాల పుష్పాలతో అం దంగా తీర్చిదిద్దడం జరుగుతుం దన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా 25వతేదీన ఉదయం మహా గణపతి, సుదర్శన హోమము, స్వామివారి గ్రామోత్సవం, సాయంత్రం ధ్వజారోహనం, అంకురార్పణ, 26న ఉదయం అభిషేకాలు, దీపోత్సవం, రుద్రహోమం, మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి కళ్యాణోత్సవం, వృష భ వాహనోత్సవం, సాయంత్రం నాలుగు యమ పూజలు అత్యంత వైభవం గా జరుగుతాయన్నారు. సాయంత్రం 6 గంటల నుండి 27వతేదీ ఉదయం 6 గంటలలకు పలు ఢీ షో, ఆర్కెస్ట్రా సాంప్రదాయక సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. 27వతేదీ ఉదయం అభిషేకా ర్చనలు, 10 గంటలకు రథసంప్రో క్షణ, 11 గంటలకు దవనో త్స వము, మధ్యాహ్నం 1 గంటకు స్వామివారి బ్రహ్మ రథోత్సవం, సాయంత్రం దూలోత్సవం, 28న అభిషేకార్చనలు 10 గంటలకు సింహ వాహ నోత్స వము, ఉదయం 11 గంటలకు చండి హోమం, 2 గంటలకు మహాపూ ర్ణాహుతి, రాత్రి 10 గంటలకు ముత్యాలపల్లకి, కీలు గుర్రాల ప్రదర్శన, మార్చి 1న ఉదయం 8 గంటలకు అభిషేకార్చనలు, వసంతో త్సవం, ధ్వజవ రోహణ కార్యక్రమం రాత్రి 7 గంటలకు శయనోత్సవం కార్యక్రమం నిర్వహి ంచడం జరుగు తుం దన్నారు. శివరాత్రి ఉత్స వాల్లో హిందూపురం నియో జక వర్గం ప్రజలతో పాటు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజర వుతారని వారికి అవస రమై న సౌకర్యాలు కల్పిస్తామని రామానందన్ పేర్కొన్నారు. లేపాక్షి గ్రామ పెద్దలు ప్రతి ఒక్కరూ శివరాత్రి బ్రహ్మోత్సవాల కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి తెలిపారు. ఆగమికులు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో జరిగే పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు తెలిపారు.



లేపాక్షి ఆలయం ముఖద్వారం



లేపాక్షి నంది విగ్రహం



లేపాక్షి ఆలయ కమిటీ ఛైర్మన్ కరణం రామానందన్

# మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన సిద్దేశ్వరాలయం

**- 26న అఖండ భజన, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం**
**- 27న సాయంత్రం మహా రథోత్సవం, 28న లంకాదహనం**

ఉరవకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామంలోగల 1,000 సంవత్సరాల క్రితం చాళుక్యుల కాలంలో నిర్మించినట్లు తెలుస్తున్న పురాతన సిద్దేశ్వరస్వామి వారి ఆలయం మూడు రోజులపాటు జరిగే మహాశివరాత్రి పర్వదిన ఉత్సవాలకు సర్వాంగ సుందర ంగా ముస్తాబైంది. స్వస్తిశ్రీ శోభకృ త్‌నామ సంవత్సరం మాఘశుద్ధ బహుళ త్రయోదశి మహాశివరాత్రి 26 తేది బుధవారం నుండి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కార్యనిర్వహణ అంగదాల క్రిష్ణయ్య, గ్రామపెద్దలు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా అదే రోజు స్వామివారికి అభిషేకాలు, అఖండ భజన అనంతరం రాత్రి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం జరుగుతుందన్నారు. 27వ తేదీన గురువారం సాయంత్రం 5 గంటలకు మహా రథోత్సవం, 28వ తేదీన శుక్రవారం ఆదివారం లంకాదహన కార్యక్రమాలు జరుగుతాయని వారు వివరించారు.

**ఆలయ ప్రాశస్త్యము, చరిత్ర :**

స్థానికుల ద్వారా తెలుస్తున్న వివరాల మేరకు ఉరవకొండకు 7కిలో మీటర్ల దూరంలో ఉన్న పెద్దముష్టూరు గ్రామంలోని పురాతనమైన సిద్దేశ్వరస్వామి ఆలయాన్ని రాయల కాలంలో నిర్మించినట్లు తెలుస్తుండగా ఇటీవల పురావ స్తుశాఖ అధికారులు పరిశోధనలు జరిపిన అనంతరం దేవాలయం దాదాపు 1,000 సంవత్సరాల క్రింత చాళుక్యుల హయాములో నిర్మించ బడినట్లు నిర్మాణ శైలినిబట్టి తేల్చారు. ప్రధానముగా దేవాలయాన్ని గజాయము అనగా గజలక్ష్మి ఆలయమును నిర్మించారు. దేవాలయము ప్రధాన ద్వారము లో గర్భగుడిపైన గజలక్ష్మి బొమ్మలు కనిసిస్తుంది. లక్ష్మి బొమ్మలకు ఇరువైపు లా ఏనుగుల ప్రతి మలు కనబడుతాయి. దేవాలయ ప్రధాన ద్వారం ముందు తాబేలు, మొసలిపైన నిలబడిఉన్న దేవకన్యల ప్రతిమలు కనిపి స్తాయి. ఈ ప్రతిమలు చాళుక్య రాజులు నిర్మించిన దేవాలయములలో మాత్ర మే అగుపి స్తుంటాయని చెబుతారు. ముఖద్వారం ఇరువైపులా నాలుగు ప్రభలపైన ఒక్కొక్క స్తంభముపై నాలుగు చొప్పున మొత్తము 16 సాలబం జికల ప్రతి మలు చూడవచ్చు. సాలబంజికలు అంటే రాత్రివేళ ఈ ప్రతిమలు జీవ ము పోసుకొని నృత్యము, గానము, భజనచేసి దైవాన్ని అనందపరు స్తాయని ఇతిహాసం ద్వారా తెలుస్తోందని పరిశీలకులు చెబుతారు. అయితే స్తంభాలు పరిశీలిస్తే ఇలాంటి స్తంభాలు హంపీ వితలరాయ దేవాలయంలో ఉన్న సరి గమ స్తంభాలను పోలి కనబడుతుండటం విశేషం. దేవాలయం ప్రధాన మం టపము, గర్భగుడి ఈ రెండింటి మధ్య పైకప్పు భాగములో అష్టదళ పద్మము కనిపిస్తుంది. ఇలాంటి అష్టదళపద్మాలు కలిగిన దేవాలయాలు రాష్ట్రంలో 8 ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడి గర్భగుడిలో శివలింగము చుట్టూ ప్రదీక్షిణలు చేసుకొనే అవకాశము ఉండ టం అష్టదళపద్మ ప్రతిమలు కల దేవాలయములలో మాత్రమే ఉంటుందని అంటు న్నారు. దేవాలయ మంటపంలో నాలుగు ప్రధాన స్తాంభాలు కమనీ యమైన శిల్పాకృతి గోచరి స్తుంది. ఒక స్తంభం భగీరత తపస్సు, రామచరిత్ర, ఇంకోక స్తంభముపై కృష్ణావతారాము లంకలో రావణుని ఎదుట ఆంజనేయుడు తోక సింహసనముపై కూర్చోన్న ప్రతిమలు కనబడుతాయి. దేవాలయాన్ని శైవ భక్తులు నిర్మించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. వైష్ణవ భక్తులపై తమదే పైచేయి ఉండాలని శైవభక్తులు తలచి దేవాలయ ప్రధాన ద్వారం వద్ద విష్ణు-ధనస్సు ఏర్పాటు చేశారు. దేవాలయంలో ప్రవేశిం చాలంటే విష్ణు-ధనస్సుపై పాదం ఉంచి వెళ్లాల్సి ఉంటుంది. విష్ణు- ధనస్సుకు ఇరువై పులా శంకు, చక్రము గుర్తులు స్పష్టంగా అగుపి స్తాయి. దేవాలయము ప్రధాన ముఖద్వారముపై శివపార్వతుల వారి ప్రమ ధగణాల ప్రతిమలున్నాయి. దేవాలయ చరిత్ర విషయము కర్నాటక రాష్ట్రం చేళ్ళగురికి ఎర్రితాతస్వామి జీవిత చరిత్ర ప్రస్తావించబడి ఉండటం మరో విశే షం. ఎర్రితాత స్వామి లవారు ఈ దేవాలయానికివచ్చి ఆలయము ముందు ఉన్న నందిను లేచిరా బసవన్న అని పిలువగా రాతి బసవన్న ప్రాణము పోసుకొని లేచివచ్చి ఆయన వెంట ఆలయము చుట్టూ తిరిగినట్లు చెబుతారు. ఇందుకు నిదర్శనమే దేవాల యము విమాన గోపురము పరిశీలిస్తే పలు ఆసక్తిగత విషయములు గోచరి స్తాయి. రాయలవారి కాల ములో నిర్మించిన ఆలయాల్లో విమాన గోపుర ములు చతురస్ర, దీర్ఘచతురస్రా కారములో ఉంచాయని చాళుక్యుల కాలము లో మాత్రమే వృత్తాకారములో నిర్మించారని చెబుతారు. జిల్లాలోనే అతిపె ద్దదైన 5.5 అడుగుల ఎత్తుగల శివలింగం ఈ ఆలయంలోనే భక్తులకు దర్శి నమిస్తుంది. మార్చి, సెప్టెంబర్ నెలల చివరి వారాల్లో సూర్య కిరణాలు నేరుగా ఆలయంలోని లింగాన్ని తాకడం ఇక్కడ విశేషంగా చెప్పాలి.



పెద్ద ముష్టూరులోని 1,000 సంవత్సరాల క్రితంనాటి సిద్దేశ్వరస్వామి ఆలయం



జిల్లాలోనే అతిపెద్దదైన సిద్దేశ్వరస్వామి లింగం

# ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్ని క

అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవా ర్తప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఎలక్షన్ అధికారి రాధిక సమక్షంలో జరిగింది అసోసియేషన్ అధ్యక్షుడు జయనాథ్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా నరేష్ బాబు, సహాయ అధ్యక్షుడిగా సృజన్ బాబు, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ జాకీర్ హుస్సేన్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శివసాగర్, సహాయ కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా జయ నరసింహ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా సునంద రామ మోహన్ గురునాథ రెడ్డి సోమశేఖర్ ఉమా మనోహర రాజు భీమప్ప పృథ్వి రాజు రాజేంద్రప్రసాద్ సత్యనారాయణ లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు రెండు సంవత్సరాల పాటు వారి బాధ్యతలను నిర్వర్తించనున్నారు. ఎక్సైజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు నూతన కార్యవర్గ సభ్యులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక సందర్భంగా ఐక్యత చాటుతున్న దృశ్యం

# డంపింగ్ యార్డ్ ను తొలగించాలి!

**ప్రజల ప్రాణాలను కాపాడాలి : సిపిఎం**

అనంతపురం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఈరోజు సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న కలుషితమైన గాలి, పొగ ,దుర్వాసనను పరిశీలించడం కోసం విలేకరులను డంపింగ్ యార్డ్ దగ్గరకు తీసుకెళ్లడం జరిగినది. ఈ సందర్భం గా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప, నగర కార్యదర్శి వి. రామిరెడ్డి మాట్లాడుతూ అనంతపురం నగరం నుండి ,చుట్టూ ఉన్న మేజర్ గ్రామ పంచాయతీ ల నుండి డంపింగ్ యార్డులో రోజుకు 60 టిప్పర్ లు ,100 ట్రాక్టర్లతో చెత్తా చెదారాన్ని తీసుకొని వచ్చి డంపింగ్ యార్డ్ లో వదులుతు న్నారని ఇంత పెద్ద ఎత్తున వస్తున్న చెత్తను ప్రాసెసింగ్ చేయకుండా గుట్టలు గుట్టలుగా వేయడంతో దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో 80 అడుగుల ఎత్తు చెత్త పేరుకు పోయిందని దీని నుండి నగరంలోని కొన్ని ప్రాంతాలకు, రాజీవ్ కాలనీ పంచాయతీ, నారాయణపురం పంచాయతీలో విపరీతమైన దుర్వాస నతో కూడిన పొగ, కలుషితమైన గాలి వీచి ప్రజల యొక్క ఆరోగ్యా న్ని దెబ్బతీస్తుందని విమర్శించారు. గతంలో చెత్తను ప్రాసెసింగ్ చేయడానికి 15 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి షెడ్ కట్టిన ఇవి ఏమాత్రం ఉపయోగం లేదని విమర్శించారు. డంపింగ్ యార్డ్ పైకి ఎక్కి నాయకులు చూడగా రాజీవ్ కాలనీలో ఏ ఒక్క కుటుంబం కూడా పొగ వలన కనబడకుండా ఉందని పగులు పూట ఇంత పొగ ఉంటే రాత్రుల పూట ఎంత ఉంటుందో మనల్ని పరిపాలిస్తున్న పాలకులు, మున్సిపాలిటీ అధికారులు చెప్పాలని విమర్శిం చారు. ఈ డంపింగ్ యార్డ్ వలన వృద్ధులకు, చిన్న పిల్లలకు ఊపిరితిత్తుల సమస్య, శ్వాసకోశ సంబంధ వ్యాధులు, అలర్జీ, సైనసైటిస్ లతో పాటు ఈ మధ్య కాలంలో ఈ ఏరియాలో క్యాన్సర్ బారిన పడుతున్న రోగుల సంఖ్య పెరు గుతున్నద ని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్ర భుత్వాలు స్వచ్ఛమైన గాలి కో సం కోట్ల రూపాయలను ఖర్చు పెడు తున్న ఈ డంపింగ్ యా ర్డ్‌ను ఎందుకు తరలిం చడం లేదని తెలిపారు. కేంద్ర ప్రభు త్వం స్వచ్ఛ భారత్ పేరుతో, రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర పేరుతో , అనంతపురం పాలక మండలి స్వచ్ఛ అనం తపురం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ ఊసపోక కబుర్లు చెప్పుకుంటూ కాలం వెల్లదీస్తున్నారని విమర్శించారు. ఈ డంపింగ్ యార్డ్ మున్సిపల్ అధికారులకు, పాలకులకు కామధేనువు తయారైందని విమర్శించారు. కావున ఈ డంపింగ్ యార్డ్ ను తొలగించి ప్రజల ప్రాణాల ను కాపాడాలని అనంతపురం నగరాన్ని, చుట్టూ ఉన్న పంచాయతీలోని ప్రజలను స్వచ్ఛమైన గాలి పీల్చుకునే అవకాశం పాలకులు కల్పించాలని తెలిపారు. లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన లు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారాయణ, ముత్తుజ రాజీవ్ కాలనీ ఉపసర్పంచ్ మసూద్ ,వలీ,నగర కమిటీ సభ్యులు బాలకృష్ణ, వెంకటేశు ,వెంకట ఇస్మాయిల్,బేల్దార్ భాష తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

# భక్తులతో కిక్కిరిసిన అశ్వత్థక్షేత్రం

పెద్దపప్పూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండల ంలోని చిన్నపప్పూరు సమీపం లోని పెన్నానది తీరాన వెల సిన అశ్వత్థక్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. మాఘమాసం నాల్గవ ఆదివారం తిరుణాల సందర్భంగా పెద్దఎత్తున భక్తు లు తరలివచ్చి శ్రీఅశ్వత్థ నారాయణస్వామి, శ్రీచక్రభీవ ఎలింగేశ్వరస్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకు న్నారు. ముందుగా ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్నాన ఘట్టాలతో పాటు పెన్నానదిలో మాఘస్నానాలు ఆచరించి పలువురు భక్తులు ఆలయం ఆవరణలో నైవేద్యం వండి స్వామివారికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు, చలువపందిళ్లు, ప్రత్యేక తాగునీటి వసతి ఏర్పాట్లు చేపట్టారు. ఆల య ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్, కాశీ, నిర్వాహకులు చంద్రమోహన్‌రెడ్డి, వెన్న పూస మల్లికార్జునరెడ్డి, వాసు, శ్రీనివాస్‌రెడ్డి, రామాంజుల్‌రెడ్డి, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీఅశ్వ త్థనారా యణస్వామి, శ్రీచక్రబీ.మలింగేశ్వరస్వామిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరిం చారు. తాడిపత్రి ఆర్టీసి అధికారులు తిరుణా లకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపారు. పలువురు స్వచ్ఛంధ సంస్థలవారు భక్తులకు తాగునీరు, అన్నదాన కార్యక్రమా లను విరివిగా చేపట్టారు. ఆలయం ఆవరణలో గాజుల అంగళ్లు, దేవతామూర్తుల ఫోటోల అంగళ్లు, మిఠాయి దుకాణాలు, చెరుకు అంగళ్లు, జెయింట్‌వీల్, తదితరవి భక్తులతో కిక్కిరిసిపోయాయి. తిరుణాలలో ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిం చారు. తిరుణాల సందర్భ ంగా శివపా ర్వతులు, లక్ష్మీసమేత మహావిష్ణువు ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు.



శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం



శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి పూజలు చేసిన దృశ్యం



శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను అలంకరించిన దృశ్యం

# నిరుద్యోగులను నయవంచన చేసిన కూటమి ప్రభుత్వం

**- ఎన్నికల హామీల అమలులో ఘోర వైఫల్యం**
**- వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌యాదవ్**

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల పాలనలో నిరుద్యో గులను నయవంచనకు పాల్పడుతోందని వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందనడానికి గ్రూప్-2 పరీక్షల నిర్వహనే నిదర్శనమని విమర్శించారు. ఒకవైపు కూటమిలోని ముఖ్య నేతలు గ్రూప్-2 పరీక్షలు వాయిదాలు వేస్తున్నట్లు లీకులు చేసి మరోవైపు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికార యంత్రాంగం ద్వారా ప్రకటనలు ఇప్పిస్తూ చివరి వరకు గ్రూప్-2 అభ్యర్థులతో బంతాట ఆడుకున్నారని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షలాది ఉద్యోగాలు ఒకేమారు నిర్వహించినా ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా ఉద్యోగుల కల్పన చేపట్టారన్నారు. అందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన గ్రూప్-2 పరీక్షలను ఒకరిపై ఒకరు నెపం వేసుకుని చివరి వరకు పరీక్షలు జరుగుతాయా లేదా అన్న సంశయాన్ని నిరుద్యోగుల్లో నెలకొల్పాయన్నారు. అంతేకాకుండా తమకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టిన గ్రూప్-2 అభ్యర్థులపై లాఠీ చార్జీ చేయడం అప్రజాస్వామికమని వైసిపి తరుపున తీవ్రంగా . ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు అనేక గుప్పించిన చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు అధికారంలోకి రాగానే ఆ హామీలన్నీ విస్మరించారని విమర్శించారు. ఇప్పటికైనా ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయకుంటే వైసిపి విద్యార్థి విభాగం నిరుద్యోగుల తరుపున పోరాడుతుందని హెచ్చరించారు. సమావేశంలో వైసిపి విద్యార్థి విభాగం నగరాధ్యక్షులు కైలాష్, విద్యార్థి విభాగం నేతలు పవన్, బాబా, రాహుల్‌రెడ్డి, నితిన్, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్

# అబద్దాలతో రైతులను మభ్య పెట్టవద్దు - ప్రభుత్వానికి ఉషశ్రీ, దీపిక హితవు

హిందూపురం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

నిత్యం అబద్దాలతో ప్రజలను మభ్య పెడుతున్న టిడిపి సారథ్యంలోని కూటమి ప్రభుత్వం తాజాగా హంద్రీనీవా పథకంపై రైతులను కూడా మభ్య పెడుతోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ, ఆ పార్టీ హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి విమర్శించారు. హంద్రీనీవా నీటితో జిల్లాలో చెరువులన్నిటిని పూర్తిగా నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం వైసీపీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. దీపిక మాట్లాడుతూ ఆరేళ్ల తర్వాత హంద్రీనీవా నీటిని చేస్తున్నామని స్థానిక టిడిపి ప్రకటనలు చేయడం హాస్యాస్పదమన్నారు. జగన్ హయాంలోనే 2024లో కూడా నీటిని ఈ ప్రాంతానికి తెచ్చామని గుర్తు చేశారు. అంతకుముందే వైయస్సార్ కృషితో ఈ పథకానికి ప్రాణం పోయడం జరిగిందని అన్నారు. గొల్లపల్లి ప్రాజెక్టులో ఉన్న అర టీఎంసీ నీళ్ల ఏ నియోజకవర్గానికి ఎంత ఇస్తారు అని చెప్పకుండా ప్రకటనలు మాత్రం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం రాచపల్లి వద్ద హంద్రీనీవా నీటికి గంగ పూజ చేస్తామని తొలుత ఎమ్మెల్యే కార్యాలయం ప్రకటన చేసిందని, నీరు రాకపోయేసరికి చేతులెత్తేసిందన్నారు. మన ప్రాం తానికే నీరు సరిపడా లేనప్పటికీ కుప్పం తరలించేందుకు ప్రయత్నించడం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉషశ్రీ మాట్లాడుతూ హంద్రీనీవా పథకం పనులు కొద్దిరోజులుగా వేగంగా జరుగుతున్నాయి అని ఇదంతా కుప్పం కు నీటిని తరలించేందుకు జరుగుతున్న వ్యవహారమేనని అనుమానం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో పెనుకొండ, హిందూపురం, మడక శిర నియోజకవర్గం చెరువులకు పుష్కలంగా నీరు అందించి నింపడం జరిగిం దని అన్నారు. కానీ జిల్లా మంత్రి సవితమ్మ ఇంతవరకు చెరువులు నింపడంలో విఫలమైందని విమర్శించారు. మరోవైపు సూపర్ సిక్స్ హామీలతో సూపర్ చీటింగ్ చేసి అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ఇప్పుడు అమలు చేయాల్సింది పోయి డబ్బులు లేవని చంద్రబాబు చేతుల ెత్తేయడంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుందని అన్నారు. కొద్దిరోజుల కిందట మిర్చి యార్డుకు జగన్ వచ్చి రైతులకు సంఘీ భావం చెప్పగా ప్రజలు రైతుల నుంచి వచ్చిన స్పం దన చూసి కూటమి ప్రభు త్వం భయ పడుతోందని అన్నారు. ఇదిలా ఉండగా హంద్రీనీవా పథకంపై అధి కారులు కూడా క్లారిటీ లేదని అన్నారు. ఎన్ని రోజులు నీళ్ల వదులుతారు.. చెరువు లను ఎప్పుడు నింపుతారు స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్ని ంచారు. ఆరేళ్ల తర్వాత నీటిని తెస్తున్నామని సోషల్ మీడియాలో టిడిపి వారు కథలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. 2024 సంవత్సరంలో జగన్ హయాంలో చెరువులకు నీటిని తెచ్చామని గుర్తు చేశారు. జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు తమ బాధ్యత నెరవేర్చి చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ రైతుల పక్షమని ఆమె స్పష్టం చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ లు బలరామిరెడ్డి, జేబీవుల, వైసీపీ రాష్ట్ర కురువ విభాగం వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్, పార్టీ కన్వీనర్లు నిస్సార్, రామకృష్ణారెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీరామ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న దీపిక, ఉషశ్రీ

# సింహవాహనంపై దర్శనమిచ్చిన శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన ఆదివారం రాత్రి సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంక రించారు. ఇందులో భాగంగా గణపతిపూజ, పుణ్యాహవాచనము, ఆదిత్యపారా యణము, గణపతిహోమము. సూర్యనారాయణ మూలమంత్ర హోమము, పరివారదేవతా హోమాలు, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం, తదితర పూజలు నిర్వహించారు. అలాగే శ్రీరా జరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజ నేయస్వామి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి స్వామివారు సింహ వాహనంపై పురవీధుల్లో విహరించారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, కమిటీ సభ్యులు పరిశె చంద్రశేఖర్, చంద్రమోహన్‌నాయుడు, ఆలయ సిబ్బంది విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



సింహవాహనంపై పరమేశ్వరుడు